క్లుప్తంగా

సంతలో ఉచిత భోజనం



భాకరాపేట: వారపు సంతలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సొంత నిధులతో రైతులకు ఉచిత భోజనం కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీపీ బాలం యుగంధర్ రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం ఈ ఉచిత భోజనం ప్రారంభించారు. సంతకు వచ్చిన వారు ఖాళీ కడుపుతో పోకూడదని ఎమ్మెల్యే సంకల్పించి నియోజకవర్గంలో అన్ని వారపు సంతల్లో ఉచిత భోజనం అందించడం అభినందనీయమన్నారు. సర్పంచ్ మనోహర్, మండల పార్టీ అధ్యక్షుడు కొండారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖదీర్ అహ్మద్, డివిజన్ అధ్యక్షుడు అక్బర్ పాల్గొన్నారు.

రేపు పాలిసెట్‌పై అవగాహన సదస్సు

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి భవానీనగర్‌లోని శ్రీగగన విద్యా సంస్థలో ఆదివారం పాలిసెట్‌పై ఉచిత అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ ఎ.కరుణామూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 95535 90099, 90140 52757నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

16న ఉచిత బోయ వివాహ పరిచయ వేదిక

తిరుపతి కల్చరల్: తిరుమల తిరుపతి వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత బోయ వివా హ పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు ఎంకే.నాగరాజు తెలిపారు. ఆయన శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కపిలతీర్థం సమీపంలోని అలిపిరి మార్గంలో ఉన్న వాల్మీకి రామాలయ ప్రాంగణంలో ఈ పరిచయ వేదిక ఉంటుందని వివరించారు.

జీవో-52 ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

తిరుపతి కల్చరల్: వాల్మీకి, బోయ, ఒరియా, బెంతోలైన అగ్రకులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ విడుదల చేసిన జీవో 52ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని భారత్ యువజన సమాఖ్య నేత బాణావత్ వినోద్ రాథోడ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జీవో 52 కారణంగా గిరిజనులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు. భారత్ యువజన సమాఖ్య సభ్యులు రవితేజ, సంతోష్, బాలాజీ, అంకిత్, విశాల్ పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



అంబేడ్కర్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ గురుమూర్తి



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న మేయర్ శిరీష, కమిషనర్ హరిత



కేక్ కట్ చేస్తున్న జడ్జీలు అన్వర్‌బాషా, శ్రీనివాసరావు, సరిత

తిరుపతి అర్బన్/తుడా/ఎడ్యుకేషన్/లీగల్/మంగళం/రూరల్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. అన్ని మండలాలు, అన్ని కార్యాలయాల్లో శుక్రవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు అంబేడ్కర్‌కు ఘననివాళి అర్పించారు.

● తిరుపతి కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, డీఆర్వో ఎం. శ్రీనివాసరావు, ఆర్డీవో వి.కనకనరసారెడ్డి, అర్బన్ తహసీల్దార్ వెంకటరమణ, డివిజన్ వీఆర్వోల సంఘం అధ్యక్షుడు చెంగల్రాయల్ ఆయా కార్యాలయాల్లో నివాళి అర్పించారు. అన్నమయ్య సర్కిల్ గ్రంథాలయంలో జిల్లా గ్రంథలయాల చైర్మన్ మధుబాల, ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి, ఆర్టీసీ బహుజన ఎంప్లాయిస్ ఫెడరేషన్, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ కమిషన్ చైర్మన్ చిట్టిబాబు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

● మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నగర మేయర్ డాక్టర్ ఆర్ శిరీష, కమిషనర్ హరిత, అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు, ఇతర అధికారులతోపాటు వైఎస్సార్ సీపీ నాయకులు తలారి రాజేంద్ర అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

● శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో ఇన్‌చార్జ్ వీసీ ప్రొఫెసర్ కె.రాజారెడ్డి అంబేడ్కర్‌కు నివాళి అర్పించిన అనంతరం, వర్సిటీ 41వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని వర్సిటీలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● ఎస్వీ వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.రమణ, అంబేడ్కర్ గ్లోబల్ లా కళాశాలలో కళాశాల చైర్మన్ ఆర్.తిప్పారెడ్డి నివాళులర్పించారు.

● తిరుపతి కోర్టు ఆవరణలో ఐదవ అదనపు జిల్లా జడ్జి అన్వర్‌బాషా, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు, స్థానిక ఐదవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సరిత, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు గోపిచంద్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

● తిరుపతి కో-ఆపరేటివ్ (టౌన్) బ్యాంక్‌లో చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, బ్యాంక్ ఎండీ విజయభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బ్యాంకు డైరెక్టర్లు పాల్గొన్నారు. తిరుపతి టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో డీఎస్పీ మురళీధర్, ఆర్‌ఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఎస్‌ఐ మోహన్‌నాయక్, ఎఫ్‌ఆర్‌వోలు మురళీకృష్ణ, ప్రేమ్ అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

● తిరుపతి ఎస్పీడీసీఎల్ ఎస్‌ఈ కార్యాలయంలో ఎస్‌ఈ కృష్ణారెడ్డి, టెక్నికల్ ఈఈ సుబ్బారావు, డీఈ కాకి.బాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. అవిలాల సర్పంచ్ సీవీ రమణ, తిరుపతి రూరల్ వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, వైఎస్సార్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఉపేంద్రరెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నరేంద్రబాబు, గోపిమాదిగ, చిగురువాడ, ఓటేరులో సర్పంచులు ముచ్చెలి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, లక్ష్మి, ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షులు సూర్యకిరణ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

చంద్రగిరి: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ నిరంజన్, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

భాకరాపేట: ఎర్రావారిపాళెం మండలంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించి, అన్నదానం చేశారు.

రామచంద్రాపురం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ భాను కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ మహ్మద్ రఫీ, ఎంపీటీసీలు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

పాకాల : శ్రీనివాస నగర్‌లో వైఎస్సార్‌సీపీ పంచాయతీ కన్వీనర్ మోహన్ ఆధ్వర్యంలో, ఎంపీపీ లోకనాథం, జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డితోపాటు వైఎస్సార్‌సీపీ నేత నంగా బాబురెడ్డి, మునీర్, గుండ్లూరి సురేష్, డాక్టర్ శివకుమార్ అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. గాదంకి పంచాయతీలో సీహెచ్‌ఓ సుధా వైద్య సేవలు అందించారు.



భాకరాపేట: నివాళులర్పిస్తున్న మోహిత్ రెడ్డి



చంద్రగిరి: అంబేడ్కర్ జయంతి వేడుకల్లో హర్షిత్



ఎస్పీడీసీఎల్ తిరుపతి సర్కిల్ కార్యాలయంలో....



అంబేడ్కర్ గ్లోబల్ లా కళాశాలలో విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న చైర్మన్



టౌన్‌బ్యాంక్‌లో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి



కలెక్టరేట్‌లో నివాళి అర్పిస్తున్న జేసీ, డీఆర్వో



నివాళులర్పిస్తున్న ఆర్డీవో కనకనరసారెడ్డి



రుయా ఆసుపత్రిలో నివాళి అర్పిస్తున్న నేతలు



టీటీడీ బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ నివాళి

చలివేంద్రం ప్రారంభం



మజ్జిగ పంపిణీ చేస్తున్న సర్పంచ్ రామచంద్రారెడ్డి

తిరుచానూరు(చంద్రగిరి): స్థానిక తిరుచానూరు అమ్మవారి పుష్కరిణి సమీపంలో శుక్రవారం శ్రీపద్మావతి శ్రీనివాస ట్యాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక సర్పంచ్ రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. శిల్పారామంలో ఏఓ ఖాదర్‌వల్లీ అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు.

అగ్ని మాపక వారోత్సవాలు ప్రారంభం

పాకాల : స్థానిక అగ్నిమాపక కేంద్రంలో శుక్రవారం అగ్ని మాపక వారోత్సవాలు ప్రారంభించినట్లు ఇన్‌చార్జ్ ఎస్‌ఎఫ్‌ఓ కె.విశ్వనాథం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి, ఎంపీపీ లోకనాథం, నంగా బాబురెడ్డి, సిబ్బంది రాజు, భాస్కర్, నరేంద్ర, నాగేంద్రబాబు, నాగార్జున పాల్గొన్నారు.

తిరుమల: రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ వారోత్సవాలు తిరుమలలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగమారెడ్డి తిరుపాల్ రెడ్డి ఈ వారోత్సవాలను ప్రారంభించారు. 14వ తేదీ నుంచి వారం రోజులపాటు ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు.మొదటి రోజు కరపత్రాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఏడీఎఫ్‌వో ఆదినారాయణ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలలో వృద్ధుడు అదృశ్యం



దుక్కాదేముడు

తిరుమల : శ్రీవారి దర్శనానికి వచ్చిన వృద్ధుడు అదృశ్యంపై కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు, విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, రాయపురాజుపేటకు చెందిన దుక్కాదేముడు (60) కుటుంబసభ్యులతో కలిసి గత నెల 25వ తేదీ తిరుమలకు చేరుకున్నాడు. సర్వదర్శనం చేసుకున్న కుటుంబం 26వ తేదీ శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న అఖిలాండం వద్దకు వెళ్లగా ఆ రద్దీలో వృద్ధుడు తప్పిపోయాడు. దీంతో కుటుంబసభ్యుడు టి.సత్యం ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు. ఈ వృద్ధుడిని ఎవరైనా గుర్తిస్తే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ 0877-2289027కు తెలియజేయాలని కోరారు.

తిరుపతి ప్రజల కల సాకారం



కొబ్బరి కాయలు సమర్పిస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్లు, ఆలయ చైర్మన్ తదితరులు

తిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగజాతరను రాష్ట్ర పండుగగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించి తద్వారా యావత్ తిరుపతి ప్రజల కల సాకారం చేశారని మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ప్రత్యేక జీవో విడుదల చేసిన సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్లు గంగమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 1116 కొబ్బరి కాయలు సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. డిప్యూటీమేయర్ ముద్ర నారాయణ, ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్, ఈవో మునిక్రిష్ణయ్య, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ట్రాన్స్‌జెండర్ దినోత్సవం

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి భవానీనగర్‌లోని వన్ స్టాప్ సెంటర్‌లో శుక్రవారం మహిళా వర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం, వన్ స్టాప్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ట్రాన్స్‌జెండర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కో-ఆర్డినేటర్ ఎ.మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుంచే పిల్లల హక్కులను తల్లిదండ్రులు గౌరవిస్తూ వారికి తగ్గట్టుగా పిల్లలను మలుచుకున్నప్పుడు ట్రాన్స్‌జెండర్లకు మానసిక కుంగుబాటు ఉండదని, మొట్టమొదటగా తల్లిదండ్రులు అలాంటి పిల్లలను ఆదరించాలని కోరారు. మహిళా అధ్యయన కేంద్రం రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ టి.చైతన్య మాట్లాడుతూ అన్ని రంగాల్లో వారు ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ ప్రభుత్వ సేవలను ఎలా ఉపయోగించుకోవాలో డిప్యూటీ తహసీల్దార్ విజయభాస్కర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎం లతాకుమారి పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం

తిరుపతి కల్చరల్: సమరశీల పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని ఐఎఫ్‌టీయూ ఆలిండియా అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ, ప్రధాన కార్యదర్శి బి.ప్రదీప్, రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈనెల 16 నుంచి నిర్వహించే ఐఎఫ్‌టీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం నాలుగు కాళ్ల మండపం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు డప్పు కళాకారుల బృందంతో ప్రచార భేరి చేపట్టారు.

మోదీని గద్దె దింపాలి



అంబేడ్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేంత వరకు పోరాడతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి.హరినాథ్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు తెలిపారు. నగరంలో ఎర్రజెండాలు చేతపట్టి ర్యాలీ చేపట్టారు. సీపీఐ, సీపీఎం నేతలు పాల్గొన్నారు.

ఇంటింటా 'జగనన్నే మా భవిష్యత్'



తిరుపతిలో మహిళకు స్టిక్కర్ అందజేస్తున్న డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి



ఎర్రావారిపాళెంలో గోడపై స్టిక్కర్ అతికిస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి మంగళం : రాష్ట్రంలోని ప్రతి ఇంటి పెద్దకొడుకులా బాగోగులు చూస్తుండడం వల్లే అందరూ 'జగనన్నే మా భవిష్యత్' అంటున్నారని, తిరుపతి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. తిరుపతి 45వ డివిజన్‌లోని ముత్తుమారియమ్మ ఆలయం వద్ద నుంచి శుక్రవారం డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్ అనీష్‌రాయల్ ఆధ్వర్యంలో ఆయన 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. జేసీఎస్ అధ్యక్షులు బాలిశెట్టి కిషోర్, డివిజన్ అధ్యక్షుడు అర్జున్‌యాదవ్, కదిరి రాజేంద్ర, రాజేశ్వరి, చిన్న, విష్ణు, వినోద్, తులసి, అమరనాథ్ రెడ్డి, వసంత పాల్గొన్నారు.

ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తోంది

భాకరాపేట : 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం ప్రజల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపుతోందని చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం ఎర్రావారిపాళెం పంచాయతీలో బాలాజీ నగర్లో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ అనపల ఎల్లమ్మ, సుబ్రమణ్యం, ఉప సర్పంచ్ హేమంత్ కిషోర్ రెడ్డి(సన్నీ), సీనియర్ నాయకులు పెద్ద రెడ్డెప్ప రెడ్డి, మండల ఇన్‌చార్జి చెంగల్ రెడ్డి, కన్వీనర్ నాగార్జున రెడ్డి, ఎంపీపీ శివలక్ష్మి, జెడ్పీటీసీ కరుణాకర్ రెడ్డి, పంచాయతీ కన్వీనర్ రమణా రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు నడిపి రెడ్డెప్ప రెడ్డి, యూత్ నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

టీడీపీ స్టిక్కర్ల చించివేత

తిరుపతి మంగళం : ఎన్నడూ ఊహించని విధంగా సంక్షేమ పథకాలు అందించి మా జీవితాల్లో వెలుగులు నింపిన మా దేవుడు జగనన్నకే మా గుండెల్లోనూ, ఇంట్లోనూ స్థానం ఉంటుందని మహిళలు స్పష్టం చేశారు. మంగళం సప్తగిరినగర్‌లో మూడు రోజులుగా చంద్రగిరి టీడీపీ ఇన్‌చార్జ్ పులివర్తి నాని 'మీ ఇంటికి మీ నాని' కార్యక్రమాన్ని నిర్వహిస్తూ స్టిక్కర్లను అతికిస్తున్నారు. అయితే టీడీపీ నాయకులకు అడుగడుగునా అవమానాలే ఎదురవుతున్నాయి. ఏ ఇంటికి వెళ్లినా ''ఇన్నాళ్లు ఏమయ్యారు.. ఎన్నికలప్పుడే గుర్తు వస్తామా?'' అంటూ ప్రజలు అడిగే ఎదురుప్రశ్నలకు వారికి నోటమాటరావడం లేదు. ''మా గుండెల్లోనూ, మా ఇంటిలోనూ జగనన్నతో పాటు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాత్రమే ఉంటారని స్థానిక మహిళలు తేల్చి చెప్పారు. సప్తగిరికాలనీలో ఇంటి గోడలపై అంటించిన టీడీపీ నాని స్టిక్కర్లను, టీడీపీ నాయకుల ముందే చించిపారేశారు.



పులివర్తి నాని అంటించిన స్టిక్కర్లను చించేస్తున్న ఆదిలక్ష్మి

ఆర్‌కే విజ్‌కిడ్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతిలోని ఆర్‌కే విజ్‌కిడ్ అబాకస్ సంస్థ నిర్వహించనున్న వేసవి శిక్షణ శిబిరానికి సంబంధించిన వాల్ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఆ సంస్థ చైర్మన్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవులను చిన్నారులు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా ఈ శిక్షణా శిబిరంలో అబాకస్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్.విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ అబాకస్ సాధనతో గణితంపై పట్టు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు ఆర్‌కె.విమలారెడ్డి, ఆర్ఆర్ఆర్.రెడ్డి, శేషారెడ్డి, వెంకటరమణారెడ్డి, రవీంద్రారెడ్డి, విశ్వచందన్‌రెడ్డి, న్యాయవాది ఎన్.రాజారెడ్డి పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే పంచాయతీ అభివృద్ధి

చంద్రగిరి: పంచాయతీ ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమష్టి కృషితోనే పంచాయతీ అభివృద్ధి సాధ్యమని చంద్రగిరి సర్పంచ్ ముదికుప్పం రూప అన్నారు. శుక్రవారం పాత ఎంపీడీవో కార్యాలయ స్థలంలో పంచాయతీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ప్రజల సమస్యలను పంచాయతీ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ నిరంజన్, కోఆప్షన్ సభ్యుడు ఔరంజేబు, ఈఓ మహేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.